


'ఏవండీ ఇండియా నుంచి నాన్నగారు ఫోను చేసారండి' భర్త సురేష్‌తో చెప్పింది రాధ.

'ఆహా! ఏంటట విశేషాలు, అంతా కులాసాయేనా?' బూట్ల లేసులు విప్పుకుంటూ అడిగాడు సురేష్.

'అన్నీ విశేషాలేనండి' ఆనందంగా అంది రాధ.


'అబ్బో! నువ్వంత హుషారుగా ఉన్నావంటే, ఏదో పెద్ద విశేషమేనన్న మాట' నవ్వుతూ అన్నాడు సురేష్.

'ఔనండి, వచ్చేనెల ఐదవ తారీఖున మా చిన్నాన్నగారి అమ్మాయి పెళ్ళట. మనల్ని రమ్మనమని నాన్నగారు మరీ మరీ చెప్పారు' భర్తకు కాఫీ ఇస్తూ అంది రాధ.

# చిరునామా

ఎస్. నాగేంద్ర ప్రసాద్

# కథ



'సరే మీరు వెళ్ళండి. ఎలాగూ పిల్లలకి వచ్చేనెలలో సెలవులే కదా' కాఫీ సిప్ చేస్తూ అన్నాడు సురేష్.

'మీరు వెళ్లండి' అంటున్నారు. అంటే మీరు 'ఇండియాకి' రారా? అతని పక్కనే కూర్చుంటూ అంది.

'ఎలా కుదురుతుంది రాధా! ఇప్పుడున్న ప్రాజెక్టు పూర్తై మరలా ఓ కొత్త ప్రాజెక్టు, వచ్చే నెలలో వస్తుందని చెప్పాను కదా! అందుచేత నువ్వు పిల్లలు వెళ్ళి హాయిగా కొంత కాలం ఇండియాలో ఎంజాయ్ చేసి రండి' అంటూ అప్పటికప్పుడు నెట్‌లో న్యూయార్క్ నుంచి ఇండియాకి ఎయిర్ టిక్కెట్లు బుక్ చేసాడు సురేష్. సుమారు పదేళ్ళ తరువాత మాతృభూమికి వెళ్తున్నానన్న ఆనందం రాధ ముఖంలో కనిపించడంతో తృప్తిగా నవ్వుకున్నాడు సురేష్.

***

'ఒరేయ్ రాఘువా త్వరగా కారు తియ్యరా' అవతల రాధ వస్తున్న ఫ్లైటు వచ్చే టైమవుతోంది అంటూ కొడుకుని కంగారు పెట్టేసాడు పురుషోత్తమరావు.

'అబ్బా ఎందుకంత కంగారు డాడీ! అది వస్తున్న ఫ్లైటు అరగంట లేటు, ఇప్పుడే ఫోను చేసి కనుక్కున్నాను' చెప్పాడు రాఘువ.

'పోనీలేరా అరగంటే కదా! ఐనా బయలుదేరు. ఎందుకంటే ఎయిరుపోర్టుని ఊరుకి ఆ కొసని పెట్టారు,' శంషాబాదుకి మార్చిన ఎయిరుపోర్టుని తల్చుకుంటూ అన్నాడు పురుషోత్తమరావు.

తండ్రి ఇంక తనెంత చెప్పినా వినిపించుకోడని తెలిసిన రాఘువ రాత్రి తాగిన మందు ప్రభావం పూర్తిగా దిగకుండానే హేంగోవరు స్థితిలోనే కారుని బయటకి తీసాడు. కొడుకు పరిస్థితి తెలిసిన పురుపోత్తమరావు కొడుకు నిర్వాకానికి మనసులోనే బాధపడతూ డ్రైవింగ్ సీట్లో కూర్చున్నాడు.

***

ఎదురుగుండా నిండు ముత్తైదువులా వస్తున్న కూతురు రాధని పోల్చుకోవడం కొంచెం కష్టమే అయింది పురుషోత్తమరావుకి. పదేళ్ళుగా అమెరికాలో ఉంటూ ఇలా పక్కా భారతీయ స్త్రీలా వస్తున్న కూతుర్ని కించెత్తు గర్వంగా చూసాడు. ఆనందంగా విష్ చేస్తూ వారిని సమీపించింది రాధ. మనవలిద్దరూ తాతయ్యా, మావయ్యల పాదాలకు నమస్కరించారు. వారి సంస్కారాన్ని చూసిన పురుషోత్తమరావు మనసు ఆనందంతో

పొంగిపోయింది.

'ఏం నాన్నా! కులాసానా? ఏం అన్నయ్యా! ఎలా ఉన్నావు. వదినా పిల్లలు ఎలా ఉన్నారు' ఎంతో ఆప్యాయంగా అడిగింది రాధ.

అన్నింటికీ ముక్తసరిగా జవాబిస్తున్న రాఘవ వంక, పురుషోత్తమరావు వంక మార్చి మార్చి చూసిన రాధ, అన్నయ్య పరిస్థితిని అర్థం చేసుకుని మరికేం మాట్లాడకుండా వెళ్ళి మౌనంగా కార్లో కూర్చుంది. ముందు సీట్లో తాతయ్య ప్రక్కకు చేరిన మనవలు చక్కగా స్పష్టమైన తెలుగులో మాట్లాడు తుండడంతో తృప్తిగా నవ్వుకుంది రాధ.

***

'రామ్మా... రా... ఎలా ఉన్నారు' అంటూ ఆప్యా యంగా ఆడబడుచుని పలకరించింది రాఘవ భార్య సుగుణ.

'నాకేం బాగున్నానొదినా! నువ్వెలా ఉన్నావు. పిల్లలు ఏరి, వాళ్ళని చూసి ఎంతో కాలమైంది' అంటూ అన్నయ్య పిల్లలకోసం అటూ ఇటూ చూసింది రాధ.

'వాళ్ళు ఇంకా లేవలేదమ్మా. రాత్రి లేటుగా ఇంటికి వచ్చారు,' సిగ్గుగా చెప్పింది సుగుణ.

'ఏంటి తొమ్మిదవుతున్నా ఇంకా లేవలేదా?' ఆశ్చర్యంగా అడిగింది రాధ.

'అమ్మా రాధా... అవన్నీ తరువాత మాట్లాడుకో వచ్చు, ముందర వెళ్ళి కొంచెం ఫ్రెష్ అవు, పిల్లలు చూడు జెట్ లాగ్‌తో ఎలా వేలాడిపోతున్నారో' అన్న మావగారి వంక కృతజ్ఞతగా చూసింది సుగుణ.

***

'ఏంటి నాన్నా, ఇంకా విశేషాలు. చిన్నాన్నకి కాబోయే అల్లుడు ఏం చేస్తున్నాడు' మనవలతో ఆడు తున్న తండ్రి ప్రక్కన కూర్చుంటూ అడిగింది రాధ.

'అబ్బాయి ఇంజినీరమ్మా. క్రిందటి సంవత్స రమే అమెరికా వెళ్ళాడు. కుర్రవాడు మంచివా డమ్మా, అందుకే దూరమైనా ఈ సంబంధానికి ఒప్పుకున్నాడు మీ చిన్నాన్న,' చెప్పాడు పురుషోత్త మరావు.

'పోనీలే నాన్నా, మన కరుణ చాలా అదృష్టవం తురాలు. ఎంచక్కా అమెరికాలో ఉండొచ్చు' అంటూ చిన్నాన్న కూతురు కరుణ అదృష్టానికి ఆనందపడింది రాధ.

'ఔనమ్మా! అల్లుడుగారు రాలేదేం' అడిగాడు పురుషోత్తమరావు.

'నీకు తెలియందేముంది నాన్నా, అక్కడుంటే ఆయనకి ఒక్క క్షణం కూడా తీరిక ఉండదు. ఒక్క శని, ఆదివారాల్లో తప్పించి సక్రమంగా ఇంటిపట్టునే ఉండరు. శనివారం వస్తే మాత్రం, మమ్మల్ని విడిచి ఎక్కడికీ వెళ్ళరు. శనివారం ఉదయం నేనూ, ఆయన, పిల్లలు, అత్తయ్యగారు, మావయ్యగారు అందరం కలసి మాకు దగ్గరగా ఉన్న బాలాజీ మందిరానికి వెళ్తాము. అక్కడికి వెళ్ళి, ఆ రెండురో జులు బాగా ఎంజాయ్ చేసి వస్తాము. మరలా మళ్ళీ శనివారం వరకు అందరం బిజీనే' అమెరికాలో వారి జీవన శైలిని తండ్రికి వివరిస్తూ చెప్పింది రాధ.

'చాలా సంతోషమమ్మా, దూరంగా ఉన్నా మీరే నయం. ఇక్కడ మీ అన్నయ్య పిల్లలకు శనివారం వస్తేచాలు, పబ్బులు లేకపోతే క్లబ్బులు అంటూ వెళ్ళిపోయి ఆదివారం ఏ అర్ధరాత్రికో ఇంటికి చే రతారు', బాధగా మనసులోనే అనుకున్నాడు పురు షోత్తమరావు.

ఏదో ఆలోచనల్లో ఉన్న తండ్రిని 'ఏంటి నాన్నా! అలా ఉన్నారు? ఇంట్లో ఏదైనా ప్రాబ్లమా?' అను మానంగా అడిగింది రాధ.

'అబ్బే ఏం లేదమ్మా. డబ్బు రానంత వరకే మనం మనుషులమమ్మా. డబ్బు వచ్చిన నాడు, పశువుల కన్నా హీనమమ్మా' బాధగా అన్నాడు పురుషోత్తమరావు.

'తాతగారు, మాకు భగవద్గీతలోని ఈ శ్లోకానికి అర్థం చెప్పరూ' అంటూ రాధ పిల్లలిద్దరూ రావ డంతో తాత్కాలికంగా తండ్రి కూతుళ్ళ సంభాషణకి అంతరాయం కలిగింది.

'ఏ శ్లోకానికి అర్థం కావాలి బాబూ' అంటూ వారు చూపించిన శ్లోకాన్ని చూసి ఆశ్చర్యపోయి, 'ఏంటమ్మా వీళ్ళు అమెరికాలో ఉంటూ భగవద్గీత చదవగల్గుతున్నారంటే చాలా ఆశ్చర్యంగా, ఆనం దంగా కూడా ఉంది'.

'ఒక్క భగవద్గీత ఏంటి నాన్నా వాళ్ళకి సుప్ర భాతం, విష్ణుసహస్ర నామాలు కూడా కంఠతా నేర్పించారు మా మావగారు' కొంచెం గర్వంగా చెప్పింది రాధ.

'చాలా సంతోషమమ్మా, పిల్లల్ని చాలా చక్కటి 'సంస్కారంతో' పెంచుతున్నారు.

'అదేంటి నాన్నా, వేరే దేశంలో ఉన్నంత మాత్రాన మన సంస్కృతిని, సంప్రదాయాలను ఎలా మర్చిపోగలం? ఐనా ఈ క్రెడిట్ అంతా మా అత్తమామలది నాన్నా. వాళ్ళే వీళ్ళకి మంచి చెడ్డ లతో పాటు, పెద్దల పట్ల ఎలా గౌరవభావంతో మెలగాలో నేర్పారు. వీళ్ళకి కూడా వాళ్ళ తాతయ్యా, మామ్మ అంటే పంచ ప్రాణాలు. స్కూలు నుంచి వచ్చిన దగ్గర నుంచి పడుకునే వరకు వాళ్ళతోనే ఉంటూ ఏదో పురాణ పురుషుల గురుంచో, లేక ఏ దేశనాయకుడి గురించో అడిగి తెలుసుకోందే ఊరుకోరు. పాపం మావయ్యగారు ఎంతో ఓపికతో అన్నీ వాళ్ళకి విడమర్చి చెపుతారు. మొన్న మన సీతారాంకు, అమెరికాలో ఇండియన్ అసోసియేషన్ వారు పెట్టిన క్విజ్‌లో ఫస్టు ప్రైజు వచ్చింది నాన్నా' ఆనందంగా చెప్పింది రాధ.

'నిజంగా నీ అత్తమామలకు మనవలను ఇంత చక్కగా తీర్చిదిద్దుతున్నందుకు చేతులెత్తి దణ్ణం పెట్టాలమ్మా' ఉద్వేగంగా అంటున్న పురుషోత్తమ రావుతో 'మావయ్యగారు వంటైపోయింది, వస్తే వడ్డిస్తాను' అని కోడలు సుగుణ పిలవడంతో మనవ లతో పాటు బయటకి వచ్చాడు పురుషోత్తమరావు.

***

'నాన్నా కరుణ పెళ్ళికి మనం ఎన్నిరోజులు ముందుగా వెళ్తున్నాము' అడిగింది రాధ.

'ఎన్ని రోజులు ముందుగానే ఎందుకు. రాత్రి పెళ్ళి కనుక, సాయంత్రం డిన్నరు టైముకి వెళ్తే చాలు' అక్కడే ఉన్న రాఘవ అన్నాడు.


'అదేంటి, మన చిన్నాన్న కూతురి పెళ్ళికి ఏదో 'ఫార్మాలిటీగా' ఓ గంట ముందు వెళ్తామా?' రాఘవ మాటలు అర్థం కానట్లుగా అడిగింది రాధ.

'అక్కడికి ముందుగా వెళ్ళి మాత్రం ఏం

## అందం కోసం పందెం

'సఖి' ఫేం మాధవన్ ఇప్పుడు న్యూలు క్‌లో కనిపించబోతున్నాడు. షారూఖ్ ఖాన్, అమీర్ ఖాన్, తాజాగా సూర్యలను చూశాక మాధవన్ తెగించాడనిపిస్తోంది. ఇదంతా తాను నటిస్తున్న ఓ సినిమా కోసమంటూ హిందీలో రాజ్‌కుమార్ హిరాణీ రూపొంది స్తున్న 'త్రి ఇడియట్స్' చిత్రంలో అమీర్ ఖాన్, షర్మాన్ జోషిలతో కలిసి ఐఐటి స్టూడెంటుగా కనిపిస్తున్నానన్నాడు. స్టూడెంట్ లుక్ రావడానికి కసరత్తులు చేయాల్సిందేనని, అందుకోసం బ్రిటన్‌లోని తన సిస్టర్ దగ్గరికి వెళ్తున్నానని చెప్పాడు. అక్కడ క్లినిక్‌ల మీద అపారమైన నమ్మకాన్ని వెలిబుచ్చాడు.

కమల్‌హాసన్ కూతురు శృతిహాసన్ సర సన నటించడంకోసం ఆ మధ్య జిమ్‌కెళ్ళి ఓ ఆరు కిలోలు తగ్గిన మాధవన్, ఈ సిని మాలో కో స్టార్ అమీర్ ఖాన్‌తో పోటీ పడి అందంగా తయారవుతున్నాడు.



చెయ్యాలి', అడిగాడు రాఘవ.

'అంటే, అక్కడ మనం చూడాల్సిన-చేయవలసిన పెళ్ళిపనులేం ఉండవా?' తిరిగి అడిగింది రాధ.

'నువ్వు చాలా వెనకబడి ఉన్నావు, ఇండియాలో పెళ్ళిళ్ళు నువ్వనుకున్నట్లుగా లేవు. అన్నీ కాంట్రాక్టు పెళ్ళిళ్ళే! ఇప్పుడు జీలకర్ర బెల్లం దగ్గరనుంచి అన్నీ కాంట్రాక్టు తీసుకున్నవాడే చూసుకుంటాడు. మన బాబాయి, పిన్ని పెళ్ళి టైముకి వెళ్ళి పీటల మీద కూర్చోవడమే,' నవ్వుతూ అన్నాడు రాఘవ.

అతని మాటలకు బాధపడ్డ రాధ, 'అదేంటి నాన్నా! అందరూ కలసి ఎంతో సందడిగా, సరదాగా జరుపుకోవలసిన పెళ్ళిని, ఇలా ఏదో 'రిసెప్షెనులా' అనుకుంటే ఎలా? పాపం పిన్ని, బాబాయి అక్కడ ఎంత అవస్థపడుతున్నారో,' జాలిగా అంది.

'అమ్మా నువ్వనుకున్నట్లు ఎవరూ బాధపడరమ్మా, పైగా ఆనందిస్తారు. డబ్బులు పడేస్తే అన్నీ జరుగుతాయని ధీమా. అందుకే కొంచెం డబ్బులు ఎక్కువైనా ఈ రోజుల్లో అందరూ ఇటువంటి వాటికే సిద్ధపడుతున్నారు' చెప్పాడు పురుషోత్తమరావు.

మీరు ఏమైనా చెప్పండి నాన్నా, పెళ్లంటే ఎన్నటికీ మరువలేని వేడుక. ఇంటి ముందు తాటాకులతో పందిళ్ళు, వారం రోజులు ముందుగా వచ్చే బంధువుల సందడితో ఇళ్లు కళకళలాడుతుంటే ఆ ఆనందమే వేరు. అలాగే వచ్చిన బంధువులను కూర్చోపెట్టి ఆప్యాయంగా వడ్డించే ఆ సరదాల విందు భోజనాలు ఇటువంటి కాంట్రాక్టు పెళ్ళిళ్ళ వల్ల వస్తుందా నాన్నా?' ఎంతో ఆవేదనగా అంటున్న రాధని ఓ పిచ్చిదానిని చూసినట్లుగా చూసి వెళ్ళిపోయాడు రఘు. ఆమె ఆవేదను అర్థం చేసుకున్న పురుషోత్తమరావు మాత్రం ప్రస్తుత కాల మహిమ అలా ఉందని మౌనంగా ఊరుకున్నాడు.

***

కరుణ పెళ్ళిలో ఎక్కడ చూసినా కృత్రిమమే అనిపించింది రాధకు. పెళ్ళికి వచ్చినవారు ఎవరి కబుర్లలో వారున్నారు. పేకాట ఆడుతున్నవారు కొందరైతే, చాటుగా మందుకొడుతున్నవారు కొందరు. అక్కడ బిజీగా ఉన్నది ముగ్గురే ముగ్గురు. ఒకరు పురోహితుడు. అతను కూడా చాలా ఫాస్టుగా మంత్రాలు చదువుతూ, మధ్య మధ్యలో సెల్లులో ఎవరితోనో మాట్లాడుతూ చదువుతున్న మంత్రాలకు అర్థం కూడా చెప్పకుండా పెళ్ళి తంతుని అయిందనిపిస్తున్నాడు. ఇక రెండవవారు పెళ్ళికొడుకు, పెళ్ళి కూతురూను. పెళ్ళి వాళ్లదే కనుక మధ్య మధ్యలో పురోహితుడు చెప్పింది చేస్తూ వారి ఆనందంలో వాళ్ళున్నారు. ఇంక మిగిలింది ఆ పెళ్లిని రికార్డుచేస్తున్న వీడియోగ్రాఫరు. అతను మాత్రం చాలా శ్రద్ధగా తన పనిని చేసుకుంటూ పోతున్నాడు. మధ్యమధ్యలో ఫోజు సరిగా లేదంటూ మెడలో వేయించిన దండలను తీయించి ఫోటోకోసమన్నట్లు మరల మరలా వేయిస్తూ తన ప్రతిభను చూపించాలని అతను పడుతున్న తాపత్రాయానికి రాధకు అనుకోకుండా నవ్వు వచ్చింది.

***

రాధవచ్చి సుమారు వారం రోజులైనా అన్నయ్య పిల్లలిద్దరూ, ఒక్కసారి మాత్రమే ఆమెకు కనిపించడంతో 'ఏంటొదినా, మన రవి, సింధులు ఇంజనీరింగ్ చదువుతున్నది ఈ ఊళ్ళోనే కదా! మరి ఏదో ఐ.ఏ.ఎస్ చదువుతున్న వాళ్ళళ్ళా చాలా బిజీగా ఉంటూ కనీసం ఈ అత్తని కలిసే తీరిక కూడా లేకుండా ఉన్నారు, ఏంటి సంగతి?' సుగుణతో వేళాకోళంగా అంది రాధ.

'అదీ... అదీ...' ఏదో చెప్పబోతూ భర్త రాఘవని చూసి ఆగిపోయింది సుగుణ.

'ఏమైందొదినా' ఆతృతగా అడిగింది రాధ.

'ఏం లేదమ్మా, తరవాత చెప్తాను' అంటూ అక్కడనుంచి గబగబా వెళ్ళిపోయింది సుగుణ.

ఆమె ఎందుకలా వెళ్ళిపోయిందో అర్థంకాని రాధ, ఆమె వెళ్ళినవైపే చూస్తూ ఉండిపోయింది.

***

'ఏంటి నాన్నా అసలు ఈ ఇంట్లో ఏం జరుగుతోంది. ఆచారానికి, సంప్రదాయానికి మారుపేరైన ఇది మన ఇల్లేనా అనిపిస్తోంది. నిజం చెప్పండి నాన్నా! నేను వచ్చిన దగ్గరనుంచి చూస్తున్నాను ఈ ఇంట్లో ఐశ్వర్యం ఉంది కాని ఆనందం లేదనిపిస్తోంది', పురుషోత్తమరావుని నిలదీస్తూ అడిగింది రాధ.

'అంతా నా ప్రారబ్ధం తల్లీ. ఆ సంప్రదాయాలు, ఆచారాలు అన్నీ మీ అమ్మతోటే పోయాయి. మీ అన్నయ్యకు నడమంత్రపు సిరి అబ్బడంతో, ఇప్పుడు వాడు రెండు చేతులా సంపాదిస్తున్నాడు'

'మంచిదే కద నాన్నా. కొడుకు సంపాదిస్తుంటే ఆనందించాలేకాని మీరేంటి ఇలా బాధగా ఉన్నారు'

'బాధకాక మరేమిటమ్మా! వాడికి డబ్బుతో పాటు అన్ని వ్యసనాలు అలవాటయ్యాయి. ఎప్పుడైనా మీ వదిన అడిగితే దాని మీద కోప్పడతాడు. దాంతో ఇద్దరి మధ్య మనస్పర్థలు. తల్లిదండ్రులను ఆ పరిస్థితులలో చూసిన పిల్లలిద్దరు ఏనాడో వారి చెయ్యిదాటిపోయారు. సింధూకి ఇప్పటినుండి బాయ్ ఫ్రెండ్స్. రవి రాత్రైతే చాలు పబ్బులు, డిస్కోలు అంటూ పోయి ఏ అర్ధరాత్రికో వస్తాడు. వాళ్లని బాగుచెయ్యాలని ఒకటి రెండుసార్లు చెప్పి చూసాను. అప్పుడు మీ అన్నయ్య ఏమన్నాడో తెలుసామ్మా, ఇది ఇప్పుడు ఒక స్టేటస్ సింబలని, నన్ను అనవసరంగా కలుగజేసుకుని, నా పెద్దరికాన్ని పోగొట్టుకోవద్దని చెప్పాడమ్మా. అందుకే ఇలా బాధ పడడం మినహా మరేమీ చెయ్యలేక చూస్తూ ఊరుకున్నానమ్మా? బాధగా అన్నాడు పురుషోత్తామరావు.


***

'అన్నయ్యా! నేను రేపు అమెరికా వెళ్ళిపోతున్నాను. వెళ్ళేముందు నీతో కొంచెంసేపు గడపాలని ఉందిరా. ఈరోజు ఎలాగూ ఆదివారమే కదా ఏమంటావు? బయటకి వెళ్తున్న అన్నయ్య రాఘవతో అంది రాధ.

'అదేంటమ్మా, అప్పుడే వెళ్ళిపోతావా! ఇంకో వారం రోజులు ఉండొచ్చుగదా. ఏంటి బావగారు గుర్తొచ్చారా' వేళాకోళంగా అన్నాడు.

అన్నయ్య మూడ్ బావుందని గ్రహించిన రాధ ఇదే సరైన సమయం అనుకుని 'అబ్బే అదేంలేదురా, నాకిక్కడ బాగానే ఉంది కానీ నీతోటి, నీ పిల్లలతోటి గడపడం కుదరడంలేదు. మీరేమో పబ్బులు, క్లబ్బులు అంటూ తిరుగుతుంటే నాకెట్లా తోస్తుంది

## షారూఖ్ 40+లుక్ !



బాలీవుడ్ బాద్షా షారూఖ్ ఖాన్ ఏం చేసినా సంచలనమే! ఆయన తెగువ అలాంటిది. తాజాగా 40 ప్లస్ స్టైల్‌లో దర్శనమివ్వబోతున్నాడు. పక్కనే ఉన్న స్టిల్స్ చూస్తుంటే ఆ సంగతి తెలిసిపోతుంది. ఈ వేషమంతా 'రబ్ నె బనా ది జోడి' అనే సినిమా కోసమే! ఈ చిత్రానికి రచన-దర్శకత్వం ఆదిత్యాచోప్రా. అనుష్క శర్మ, షారూఖ్‌కు జోడీగా నటిస్తోంది. ప్రతి సామాన్య జోడి వెనుక అనన్యసామాన్యమైన ప్రేమకథ దాగి ఉంటుంది అనేది సినిమా ప్లాట్. ప్రేమకు ఆర్డినరీ, ప్రత్యేకం అనేవేమీ ఉండవు. మిరాకిల్ అనిపించే అనుభవాలకు ప్రేమే మూలం. ఆసక్తి- అనాసక్తి, ఆకర్షణ-అనాకర్షణ అనేవి ఇందులో చర్చిస్తారు. సాదాసీదాగా కనిపించే జోడి, ఎక్స్‌ట్రార్డినరీ లవ్‌స్టోరీ...అని యాష్‌రాజ్ క్యాంప్ తెగ ఊదరగొడుతోంది. ఈ చిత్రాన్ని దేశవ్యాప్తంగా డిసెంబర్ 12న విడుదల చేయడానికి దర్శక నిర్మాతలు సిద్ధం అవుతున్నారు. సినిమాలో ఇంతకి విషయం ఉందా లేదా అన్న సంగతి అప్పుడు తేలిపోతుంది. అంతవరకూ వేచిచూద్దాం.

చెప్పు', మెల్లిగా చురక అంటించింది రాధ.

'అది కాదమ్మా' అంటూ ఏదో చెప్పబోయిన రాఘవతో...

'అన్నయ్య నువ్వు ఏమీ అనుకోనంటే నీకొక విషయం చెప్పాలిరా! నువ్వు నీ మానాన నీ సుఖం చూసుకుంటున్నావు. ఇక్కడ వదిన ఇంట్లో ఎంత మగ్గిపోతోందో ఏనాడైనా ఆలోచించావా? అలాగే నీ పిల్లల ప్రవర్తన గురించి ఎప్పుడైనా అడిగి తెలుసుకున్నావా?' సూటిగా అడిగింది రాధ.

'ఏం... ఎందుకమ్మా అలా అడుగుతున్నావు. ఇంట్లో కావల్సినంత డబ్బుందిగా. మీ వదిన తనకు కావల్సింది తాను కొనుక్కోవచ్చుగా, నేను ఏనాడైనా కాదన్నానా,' తెలివిగా అన్నాడు రాఘవ.

'అన్నయ్యా డబ్బుతో సుఖాన్ని కొనుక్కోవచ్చునుగాని, ఆనందాన్ని కాదు. అలాగే నీ పిల్లల ప్రవర్తన ఏనాడో నీ చెయ్యిదాటిపోయింది' చెప్పడం ఆపింది రాధ.

'అంటే...' అర్థం కానట్లుగా ఆమెవంక చూసాడు రాఘవ.

'ఏంలేదురా నేనిలా చెబుతున్నానని నువ్వేమీ అనుకోవద్దు. మన రవికి ఈ మధ్యన పబ్బులు బాగా అలవాటై రాత్రి ఎప్పుడో పొద్దుపోయాక వస్తున్నాడు. అదీ ఏ పరిస్థితిలో వస్తున్నాడో నేను వేరే చెప్పనవసరం లేదు. అలాగే మన సింధుకి బాయ్ ఫ్రెండ్స్, డేటింగులు ఎక్కువైనాయి. వీళ్ళు ఈ విషయాలు ఇంట్లోవాళ్ళకి తెలియవు అనుకుంటూ వాళ్ళని వాళ్ళు మోసగించుకుంటూ బంగారంలాంటి భవిష్యత్తును చేజేతులా పాడుచేసుకుంటున్నారు. మీ పిల్లలిద్దరిలోనీ పెద్దవాళ్ళంటే గౌరవంగానీ, వాళ్ళని గౌరవించాలనే సంస్కారంగానీ మచ్చుకైనా ఉన్నాయా? వీళ్ళు మన సంస్కృతిని ఏనాడో మరచిపోయారనిపిస్తోంది. పెద్దవాళ్ళని కూడా చూడకుండా నోటికి ఎంతవస్తే అంతా మాట్లాడడమే వాళ్ళకు తెలిసిన సంస్కృతి. ఏం రవీ నేనన్నదాంట్లో ఏమైనా తప్పుందా? మొన్న అమ్మ మీద నువ్వు అరిచిన సంగతి నాన్నకు తెలియకపోవచ్చును, నాకు తెలియదనుకోకు' అంటూ అక్కడే ఉన్న రవిని అడగడంతో సిగ్గుతో తలవంచుకున్నాడు రవి.

'మీరనుకున్నట్లు మీరు 'ఆధునికత' అనే ముసుగు వేసుకుని జీవిస్తూ, అదే గొప్ప అనే భ్రమలో ఉన్నారు... పబ్బుకు వెళ్లడం స్టేటస్ సింబల్ అనుకుంటున్నారు. అవి పబ్బులు కాదురా మనకి తెలియకుండానే మనం ఇరుక్కుంటున్న 'వెబ్బులు'. ఈ పబ్బుల్లో కూరుకుపోయినవాడు అంత తొందరగా బయటకి రాలేడు. విదేశీయులు భారతీయులన్నా, మన సంస్కృతి అన్నా ఎంతో గౌరవభావంతో చూస్తారు. మరి మనం 'వెస్ట్రన్ కల్చర్' పేరుతో మన సంస్కృతిని, సంప్రదాయాలను నానా భ్రష్టుపట్టిస్తున్నాము,' ఆవేశంగా అంది రాధ.

ఆమె మాటలకు అక్కడున్న వారిలో ఇద్దరే ఇద్దరు ఆనందించారు, ఒకరు పురుషోత్తమరావుగారైతే మరొకరు ఆమె వదిన సుగుణ. రాఘవ, రవి సింధులు ముఖం మాడ్చుకుని ఉన్నారు. వాళ్ళ మొహాల్లో ఫీలింగ్స్‌ని గమనించిన రాధ వీళ్లకి ఎంత చెప్పినా వేస్టే అని బాధగా అక్కడనుంచి తన రూములోకి వెళ్ళిపోయింది.

రాఘవ, రవి, సింధులు పురుషోత్తమరావుగారి వంక, సుగుణ వంక కోపంగా చూస్తూ ఉక్రోషంగా అక్కడనుంచి వెళ్ళిపోయారు.

***

ఎయిరుపోర్టుకి వెళ్తున్నంతసేపు రాధ మౌనంగానే ఉంది. పురుషోత్తమరావు ఎంతో సీరియస్‌గా కారుని నడుపుతున్నాడు. రాధకు మనసులో ఒకటే ఆందోళన 'భారతీయులు ఇలాగే తమ అలవాట్లను, పద్ధతులను మార్చుకుంటూ పోతే కొన్ని రోజుల తరువాత మనకీ, మన దేశానికీ మిగతా దేశాలల్లో ఏ గౌరవమూ ఉండదు. ఎంతో గొప్పవైన మన సంస్కృతిని, సంప్రదాయాలను ఎందుకిలా అజ్ఞానంతో మంటగలుపుతున్నారో అర్థం కావడంలేదు. ఓ భగవంతుడా ఆధునిక నాగరికత పేరుతో పాడైపోతున్న నా దేశ ప్రజలను రక్షించుతండ్రీ!' అంటూ కనిపించని ఆ దేవుణ్ణి మనసులోనే ప్రార్థించిన రాధ కారు ఎయిరుపోర్టు చేరడంతో....

'వెళ్ళొస్తాను నాన్నా, మీ ఆరోగ్యం జాగ్రత్త! అనవసరపు విషయాల గురించి ఆలోచించి ఆరోగ్యాన్ని పాడుచేసుకోకండి. మీలాంటి వాళ్ళకి ఇటువంటి మార్పులు తట్టుకోవడం కష్టమే,' తండ్రిని ఓదారుస్తూ తన కళ్ళల్లో వచ్చిన కన్నీటిని తుడుచుకుంటూ చెక్ ఇన్ వైపు నడిచింది.

***

విమానంలో నడుముకి బెల్టు బిగించుకుని సీటు వెనక్కి వాలి కళ్ళు మూసుకున్న రాధ మనసులో ఒకటే ప్రశ్న 'ఈనాటి యువత అందరూ ఎందుకిలా తయారవుతున్నారు? బహుశా దీనికి కారణం ఇంట్లో తల్లి తండ్రులిద్దరూ సంపాదన పేరుతో బయటికి వెళ్ళిపోవడం వలన, ఇంట్లో పిల్లల్ని పట్టించుకునే నాధుడు లేకపోవడమా? పిల్లలకు స్వతంత్రత కల్పించాలని వారికి ఎక్కువ స్వేచ్ఛనిస్తున్న తల్లి తండ్రులా? లేక ఈనాడు ప్రతి ఒక్కరి దగ్గర 'డిస్పోజబుల్ మనీ' ఎక్కువగా ఉండడం వల్లనైనా కావచ్చును' ఎంత ఆలోచించినా ఆమెకు సంతృప్తికరమైన సమాధానం మాత్రం దొరకలేదు. 'సంస్కృతి, సంప్రదాయాలు గురించి అనుకోవడమే కాని వాటి 'చిరునామా' ఏమిటో తెలియని వాతావరణం ఇప్పుడు మన దేశంలో ప్రభంజనంలా వీస్తున్నది. ఈనాటి తరం వారికి ఇవి అనుకుంటూ బాధగా వెనక్కి వాలి కళ్ళు మూసుకున్న రాధ ఎక్కిన విమానం మెల్లగా రన్‌వే మీద పరిగెడుతూ ఒక్కసారిగా గాల్లోకి లేచి శూన్యంలోకి ప్రవేశించి న్యూయార్క్ వైపుకి ఎగిరింది.

*



## ఎన్నెన్ని అందాలు?

అందాలు ఆరబోస్తూ ఠీవిగా నిల్చున్న ఈమె ఎవరనుకొన్నారు? ఆ మధ్య 'ప్రేమోత్సవం' చేసి ఈ మధ్య 'జగన్మోహిని'గా అవతారమెత్తిందిలెండి. యువహీరో రాజాతో రొమాంటిక్ స్టెప్స్‌లో దర్శనమిచ్చి కుర్రాళ్ల మనసును చిత్తడిచిత్తడి చేసేస్తోంది. ఈపాటికే ఐడియా వచ్చేసుంటుంది. ఆ విగ్రహం అలాంటిది మరి. తమిళ తంబిల చేత గుళ్ళు కట్టించుకోవడానికి కూడా వెనుకాడని అందం ఆమెది. కుష్బూ తర్వాత ఆ రేంజ్, తెగువ ఉన్న అమ్మడు కూడా ఈమేనని కోలీవుడ్‌లో టాక్ ఉంది కూడా. అదేరీతిలో తెలుగు జనాల్లోను, కుర్రకారు గుండె జమనాలోను తీరిగ్గా జమైపోయింది కూడా. ఆ జనాల్లో నిర్మాతలు, దర్శకులు కూడా ఉన్నారు. అదే ఆమె పాలిట అవకాశాల వరం అని ఇటు టాలీవుడ్, అటు కోలీవుడ్ పరిశ్రమల్లో నలుగుతున్న సమాచారం. విషయం అర్థమైపోయుంటుంది... ఈ బొద్దుగుమ్మ ఎవరో కాదు, మీరు అనుకున్నట్టు నమితే! చివరిగా ఓ మాట..ఆమెతో కలిసి అలనాటి డాన్సర్ జ్యోతిలక్ష్మి కూడా'జగన్మోహిని'లో స్టెప్పులు కలిపింది. ఆ పాటకు సంబంధించిన ఫోటోలు వెబ్‌సైట్లో గుప్పుగుప్పుమంటున్నాయి.